

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com



## నిజామాబాద్ కామారెడ్డి

బుధవారం 27 ఆగస్టు 2025 8 పేజీలు


### నేడు వినాయక చవితి..

# కొలువుదీరనున్న గణనాథుడు

- విగ్రహాల ప్రతిష్ఠకు వాడవాడలా ముస్తాబైన మండపాలు
- తొమ్మిది రోజులు పూజలందుకోనున్న గణపతి





సూర్య,నాగిరెడ్డిపేట్

పార్వతీ పారమేశ్వరుల ప్రాణ పుత్రుడు. గణనాథుడు నేడు కొలువుదీరనున్నాడు. ఉండ్రలయ్యాకు దండాలుపెడుతూ నిత్య పూజలు అందించేందుకు భక్తులు సమాయత్తమయ్యారు. విఘ్నాలు తొలగించు వినాయక.. అంటూ మండపాల్లో వెలసిన దేవదేవుడికి విన్నవించే రోజు ప్రారంభం కానున్నది. ఏ కార్యం తలపెట్టినా ఆది పూజలు అందేది వినాయకుడికే. ఏ వ్రతం చేపట్టినా గణపతి స్తోత్రంతోనే పూజలు ప్రారంభించడం అనవాయితీ. మండపాల్లో కొలువుదీరనున్న వినాయకుడు మండలంలోని అన్ని గ్రామాలలో మండపాలను ఏర్పాటు చేసుకున్న నిర్వాహకులు విగ్రహాలను సిద్ధం చేసుకున్నారు. మరికొందరు మండపాల నిర్వాహకులు విగ్రహాలను కొనుగోలు చేసి వాహనాల్లో విగ్రహాలను తీసుకెళన్నారు. పండుగ వేళ పూజ సామగ్రి కోసం ప్రజలు రోడ్లపైకి రావడంతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. 2లో




### జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

# మట్టి గణపతుల పంపిణీ

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి 2లో

### మహిళా, శిశు సంక్షేమానికి

# ప్రాధాన్యత ఇవ్వాలి

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మహిళా, శిశు సంక్షేమం కోసం నిర్దేశించిన కార్యక్రమాలను పకడ్బం దీగా అమలు చేస్తూ, సంపూర్ణ లక్ష్య సాధనకు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్సు హాల్‌లో మంగళ వారం సాయంత్రం మహిళా, శిశు సంక్షేమ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష జరిపారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, సమకూర్చాల్సిన వసతులు, సిబ్బంది ఖాళీలు, సొంత భవనాల నిర్మాణాల స్థితిగతులు తదితర అంశాలపై చర్చించి, ఐ.సీ.డీ. ఎస్ అధికారులకు సూచనలు చేశారు. చిన్నారుల కోసం అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యతో పాటు (మిగతా 2లో)





### నష్టపోయిన పంట నివేదికను

# సిద్ధం చేయాలి

### - మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

సూర్య రెంజల్

ఇటీవల కురిసిన వర్షాలకు నీట మునిగిపోయిన పంటల యొక్క నివేది కను సిద్ధం చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సూచిం చారు. మంగళవారం రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగ మం గోదావరి సమీపంలో నీట మునిగిపోయినటువంటి సోయ, ఆరు తడి పంటలను ఆయన పరిశీలించారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటన చేసి నీట మునిగిపోయినటువంటి పంటల యొక్క నివేదికను సిద్ధం చేసి ఉన్నత అధికారులకు, ప్రభుత్వానికి అందించాల న్నారు. గత ప్రభుత్వ హాయంలో రైతులకు (మిగతా 2లో)





వినాయక చవితి శుభాకాంక్షలు



మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
బంధువులకు, ఆత్మీయులకు
అందరికీ పేరుపేరునా
వినాయక చవితి
శుభాకాంక్షలు
మీ....



పాల్త్య శంకర్నాయక్
జిల్లా అధ్యక్షులు , ఆల్ ఇండియా బంజారా సేవా సంగ్ సమితి. కామారెడ్డి.
సాయి బాలాజీ బోర్వెల్ : 9441022895.

వినాయక చవితి శుభాకాంక్షలు



మిత్రులకు శ్రేయోభిలాషులకు
ఆత్మీయులకు అందరికీ పేరుపేరునా
వినాయక చవితి
శుభాకాంక్షలు
మీ ఆత్మీయుడు..



బోరెడ్డి చిన్న శివారెడ్డి
శివ కాన్స్ట్రక్షన్ కామారెడ్డి 9948999096

## జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మట్టి గణపతుల పంపిణీ.

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి 9వ వార్షికోత్సవమును పురస్కరించుకొని మంగళవారం తేదీ. 26.08.2025 మంగళవారం రోజున జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు కార్యాలయ ఉద్యోగులకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరై వారి చేతుల మీదుగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయపు ఉద్యోగులకు మట్టి గణపతుల పంపిణీ చేయడం జరుగును.అనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని మరియు ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని శుభాకాంక్షలు తెలుపుతూ పర్యావరణ హితమైన మట్టి గణపతి లను పూజించడం మంచి సాంప్రదాయమని.. అదే విధంగా జిల్లా ఉద్యోగులకు మరియు జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది..ఇట్టి కార్యక్రమంలో. .కామారెడ్డి జిల్లా TGEJAC చైర్మన్ మరియు టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి..కామారెడ్డి జిల్లా TGEJAC ప్రధాన కార్యదర్శి మరియు జిల్లా టీజీవోస్ సంఘం అధ్యక్షులు దేవేందర్..టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు మరియు వారి కార్యవర్గ సభ్యులు ..టీజీఓస్ జిల్లా కార్యదర్శి సాయి రెడ్డి మరియు వారి కార్యవర్గ సభ్యులువివిధ శాఖల అధికారులు అధికారులు..కామారెడ్డి జిల్లా TGEJAC కార్య వర్గ సభ్యులుజిల్లా క్లాస్ ఫోర్ సంగం కార్యవర్గ సభ్యులు..సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము జనహిత గణేష్ మండలి కార్యవర్గ సభ్యులు.. మరియు సమీకృత జిల్లా కార్యాలయా ల సముదాయపు ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇందూర్ అర్బన్ గణేష్ మండపలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సహకారం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ధన్ పాల్ లక్ష్మీ బాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇందూర్ గణేష్ మండపాలకు రెండో రోజు అర్బన్ శాసన సభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త ఆర్థిక సహకారం కార్యక్రమాన్ని కొనసాగించారు. రెండో రోజు కూడా భారీగా మండపం నిర్వాహకులు రావడంతో వారికీ ఇబ్బంది లేకుండా పది కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ మాట్లాడుతు బాల గంగాధర్ తిలక్, ఛత్రపతి శివాజీ మహారాజ్ లను స్పూర్తిగా తీసుకొని హిందువుల లో ఐక్యమత్యం పెంపొందించడానికి గత పదేళ్లుగా ధన్ పాల్ లక్ష్మీ బాయ్ & విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ పేరుమీద ఇందూర్ నగర గణేష్ మండపాలకు తన వంతు ఆర్థిక సహకారాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.సెక్యులర్ ముసుగులో హిందువుల



ఐక్యతను విడగొట్టే కుట్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే మార్వాడి గో బ్యాక్ తీసుకొచ్చారని అన్నారు.హిందూ దేవి, దేవతల గుడులపైన హిందూ ఆడబిడ్డల పైన జరుగుతున్నా దాడులను హిందువులు సంఘాటీతం అయ్యి ఎదుర్కోవాలని సూచించారు.ఈ సంవత్సరం ఈ కార్యక్రమాన్ని రెండు రోజులు నిర్వహించడం జరిగిందని తెలియజేసారు, రెండు రోజుల్లో దాదాపు ఏడు వందల మండపాలకు సహకారం అందించడం జరిగిందన్నారు.హిందూ ధర్మ రక్షణ %ఽ% మన సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం హిందువుల్లో ఐక్యత పెంపొందించే ప్రతి కార్యక్రమానికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలియజేసారు. గణపతి నవరాత్రులను యువత భక్తిశ్రద్ధలతో నియమ,నిష్ఠలతో జరుపుకోవాలని విగ్రహ ప్రతిష్టపన నుండి నిమజ్జనం వరకు ఎటువంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహారించాలని సూచించారు.పర్యావరణ పరిరక్షణకు హిందూ బంధువులందరు వీలైనంత వరకు మట్టి గణపతులను ఉపయోగించి పర్యావరణాన్ని కాపాడాలని సూచిస్తూ ఇందూర్ అర్బన్ ప్రజలందరికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ధనపాల్ లక్ష్మీబాయి విట్టల్ గుప్తా ట్రస్ట్ సభ్యులు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధ భరించలేక యువకుడి ఆత్మహత్య

**సూర్య- బిక్కనూర్**



అప్పుల బాధ భరించలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన బండి రాజు(35) అనే వ్యక్తి కిరాణా షాపు నడుపుతూ అప్పులు ఎక్కువ కావడంతో గత కొంతకాలంగా తీవ్ర మనోవేదతో ఉన్న రాజు ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ మేరకు మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పంచనామ నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## రామాలయ నిర్మాణానికి విరాళాలు అందజేత

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో నూతన ంగా నిర్మిస్తున్న రామ మందిర నిర్మాణానికి పెద్ద ఎత్తున దాతలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీ దేవునిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు సుభాన్ రెడ్డి 11 వేల ఒక వంద 16 రూపాయలు, కాచాపూర్ గ్రామానికి చెందిన కిష్టారెడ్డి 11 వేల ఒక వంద 16 రూపాయలు, మండల కేంద్రానికి చెందిన సిద్ధా గౌడ్ 11 వేల ఒక వంద 16 రూపాయల విరాళాన్ని గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు, ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యుడు తక్కల్ల నరసారెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ అయోధ్య స్ఫూర్తితో గ్రామంలో రామాలయాన్ని అన్ని హంగులతో నిర్మిస్తున్నామని, ఆలయ నిర్మాణానికి తమ వంతుగా సహకరిస్తున్న భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునర్నిర్మాణ కమిటీ సభ్యులు చంద్రారెడ్డి, చంద్రశేఖర్, సందుగారి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.



## మట్టి గణపతులే పూజకు పుణ్యఫలం

**- డిఆర్డిఓ పిడి సురేందర్**

**సూర్య,లింగంపేట్**

మట్టి గణపతులు ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడాలని డిఆర్డిఓ పిడి సురేందర్ మండల ప్రజలకు సూచించారు.ఆయన మంగళవారం మండలంలోని మోతే గ్రామాన్ని సందర్శించి మహిళా సమైఖ్య కార్యకలాపాలకు హాజరైనారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘాల అభివృద్ధి చెంది ఆర్థికంగా బలోపేతం కావాలని తెలిపారు. మహిళా సంఘాలు తయారుచేసిన మట్టి గణపతులను పరిశీలించారు. కెమికల్స్తో రంగులు దిద్దిన గణపతిలను ఏర్పాటు చేసుకోకుండా మట్టి గణపతులను ఏర్పాటు చేసుకోవాలని మట్టి గణపతులే పూజకు పుణ్యఫలం అని పేర్కొన్నారు. అనంతరం అయ్యపల్లి తండాను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని పరిశీలించారు.వీరి వెంట ఎంపీడీవో నరేష్,స్థానిక పంచాయతీ కార్యదర్శులు,మహిళా సంఘ సభ్యులు ఉన్నారు.

## పంట నష్టం..!!

**- ఆదుకోవాలని రైతు మొర..**

**సూర్య బాల్కొండ/ముప్కాల్**



ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన యువరైతు కట్ట గోపి తను పండించిన మొక్కజొన్న పంట పూర్తిగా నాశనం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు గోపి తనకున్న ఒక ఎకరంలో మొక్కజొన్న సాగుచేయగా సోమవారం రోజు ఒక్కసారిగా కోతులు, మరోవైపు రాత్రి వేళ అడవి పందులు పంటలో పడి అర ఎకరం వరకు నష్టపరిచినట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు రూ.60 వేల రూపాయల మేర నష్టం వాటిల్లిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## నష్టపోయిన పంట నివేదికను సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

నష్టపోయినటు వంటి పంటల నష్టపరిహారం చెల్లించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారు లకు వచ్చినాక రైతుల సంక్షేమం కోసం పెద్ద పీట వేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు మెరుగైన విద్య బోధన అందించేందుకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్, మాజీ జెడ్పిటిసి నాగభూషన్ రెడ్డి, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు ఎంఎల్ రాజు, సురేందర్ గౌడ్, డైరెక్టర్ శీను, మాజీ సర్పంచ్ లు జావిదోద్దీన్, కలీమ్ బేగ్, ఓ బి సి మండల అధ్యక్షుడు లచ్చవార్ నితిన్, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, గయాసోద్దీన్, ఒడ్డెక్కమోహన్, బాబు నాయక్, సాయ గౌడ్, రవి, శ్రీకాంత్, ఆవెజ్ బేగ్, పురకాన్, సిరాజ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మహిళా, శిశు సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అన్ని సేవలు అందిస్తున్నందున మూడు నుండి ఆరు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని కలెక్టర్ అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతల సంపూర్ణ ఆరోగ్యం పై దృష్టిని కేంద్రీకరించాలని, వారికి క్రమం తప్పకుండా పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. పిల్లల బరువు, ఎత్తు, లోప పోషణ తదితర అంశాలను నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైన వారికి వైద్య సేవలు, అదనపు పోషకాహారం వంటివి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా ఉండి, అనారోగ్యంతో ఉండే పిల్లలను పీ.హెచ్.సీలకు రెఫర్ చేయాలని సూచించారు. సీడీపీఓలు, సూపర్వైజర్లు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, అంగన్వాడి కేంద్రాల పనితీరు మెరుగుపడేలా చొరవ చూపాలన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకుంటూ, ప్రతి అంగన్వాడి కేంద్రం ద్వారా చిన్నారులకు, గర్భిణీలకు నాణ్యమైన సేవలు అందేలా చూడాలన్నారు. విద్య, వైద్యారోగ్యం తదితర శాఖలతో సమన్వయం పెంపొందించుకుని, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలు సంపూర్ణంగా అమలయ్యేలా కృషి చేయాలని కలెక్టర్ హితవు పలికారు. కాగా, జిల్లాలో 1501 అంగన్వాడి కేంద్రాలకు గాను, 494 కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయని, 610 అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, మరో 397 కేంద్రాలు అద్దె భారం లేకుండా వివిధ భవనాలలో నిర్వహించబడుతున్నాయని జిల్లా సంక్షేమ అధికారి రసూల్ బీ కలెక్టర్ దృష్టికి తేగా, నూతనంగా మంజూరైన అంగన్వాడి భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని కేంద్రాలలో తాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ వంటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఖాళీల భర్తీ కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాలని, డిప్యూటేషన్ పై ఇతర ప్రాంతాలలో కొనసాగుతున్న వారి వివరాలతో కూడిన జాబితాను సమర్పించాలని డీడబ్ల్యూఓను ఆదేశించారు. ప్రతి అంగన్వాడి సెంటర్ లోనూ తప్పనిసరిగా ముఖ గుర్తింపు హాజరు సంపూర్ణంగా అమలు జరగాలని, పోషణ్ అభియాన్ ను సమర్థవంతంగా అమలు చేస్తూ చిన్నారులు, గర్భిణీలు, బాలింతల ఆరోగ్యాల పరిరక్షణకు పాటుపడాలని హితవు పలికారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి, పంచాయతీరాజ్ అధికారి శంకర్, ఆర్.డబ్ల్యు.ఎస్ డీ.ఈ రాకేష్, సీడీపీఓలు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## వినాయకుడి ఆకృతిలో విద్యార్థులు

**సూర్య- నవీపేట్**



వినాయక చవితి వస్తుందంటే చాలు ఊరు వాడల్లో సందడి నెలకొంటుంది. గణనాథుడి విగ్రహాలు పెట్టి చిన్న, పెద్ద సంబరాలలో మునిగిపోతుంటారు. గత సంవత్సరంలాగే ఈసారి ముందస్తు వేడుకలు ప్రారంభమయ్యాయి.మండల కేంద్రంలో గల లిటిల్ ఫ్లవర్ హైస్కూల్లో మంగళవారం నిర్వహించిన ముందస్తు వినాయక చవితి వేడుకలు ఆకట్టుకున్నాయి. వినాయకుడి ఆకృతిలో విద్యార్థులు చేసిన విన్యాసాలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం మట్టితో చేసిన వినాయక ప్రతిమలను విద్యార్థులు ఉపాధ్యాయులకు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మాట్లాడుతూ. వినాయక చవితి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అతి ముఖ్యమైన పండగలలో వినాయక చవితి ఒకటని. వినాయకుని రూపం యొక్క విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కరస్పాండెంట్ హన్మాండ్లు, గంగారెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అథ్లెటిక్స్ పోటీల్లో మెరిసిన నవ్యభారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు

**- అండర్ 16 బాలికల ఓవరాల్ ఛాంపియన్షిప్ కైవసము**

**సూర్య ఇందూర్**



నగరంలోని నవ్య భారతి గ్లోబల్ పాఠశాల విద్యార్థులు సిహెచ్ ఉదయ్ 60 మీటర్ల పరుగు గోల్డ్ మెడల్ కార్తీక జావ్లిన్ త్రో గోల్డ్ మెడల్, అన్విత 60 మీటర్స్ పరుగు గోల్డ్ మెడల్, అద్వితలాంగ్ జంప్ గోల్డ్ మెడల్ అతుల్ పటేల్ బ్యాక్ త్రో గోల్డ్ మెడల్, క్రాంతి 600 మీటర్స్ సిల్వర్ మెడల్ లాంగ్ జంప్ సిల్వర్ మెడల్ 60 మీటర్స్ పరుగు లో బ్రాంజ్ మెడల్, సుశాంత్ జావలిన్ త్రో బ్రాంజ్ మెడల్ లు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో సాధించారని పాఠశాల చైర్మన్ కె సంతోష్ కుమార్ కరస్పాండెంట్ శ్రీదేవి లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారికి పాఠశాల తరఫున అభినందన సభను ఏర్పాటుచేసి క్రీడాకారులను అభినందించారు. అనంతరం క్రీడాకారులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత రెండు నెలలలో నిజామాబాద్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వహించిన పోటీల్లో తమ పాఠశాల తరఫున విద్యార్థులు పాల్గొని రెండు ఛాంపియన్షిప్ లు సాధించడం, నలుగురు విద్యార్థులు ఉదయ్, కార్తీక, ఆన్విత అద్వితలు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడం గర్వకారణమని కొనియాడారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు ప్రత్యేకమైన క్రీడా ప్రణాళికను రూపొందించి, విద్యార్థులకు వివిధ క్రీడా అంశాలలో తర్ఫీదును ఇస్తున్నామని వారు తెలిపారు. గత సంవత్సర మా పాఠశాల తరఫున జాతీయస్థాయి హ్యాండ్ వాల్ పోటీల్లో పాల్గొన్న అంజలి జాతీయస్థాయి గోల్డ్ మెడల్ సాధించినట్లు తెలిపారు. మెడల్ సాధించిన క్రీడాకారులకు శిక్షణను ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థులు ఏదైనా ఒక ఆటను ఎంచుకొని వ్యాయామ ఉపాధ్యాయులు ఇచ్చిన శిక్షణను జాగ్రత్తగా చూసి పాటిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారని హితవు చెప్పారు. నవంబర్ నెల లో ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తవుతుందని విద్యార్థులు దీనిని సైతం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో హెచ్ఆర్ డైరెక్టర్ లత ప్రిన్సిపల్ ఆంథోనీ వైస్ ప్రిన్సిపల్ సరిత ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ఎస్ కార్యకర్త తండ్రిని పరామర్శించే నేతలు

**సూర్య నసురుల్లా బాద్**



నసరుల్లాబాద్ మండలానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ కార్యకర్త టేకర్ల సాయిలు తండ్రి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రస్తు తం బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి లో చికిత్స పొందుతున్నారు. ఆయన అనారోగ్యం విషయం తెలి సిన,పార్టీ నాయకులు ఆసుపత్రికి చేరుకొని ఆయన ఆరోగ్య స్థితిని పరిశీలిం చారు.మంగళవారం బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, కామారెడ్డి జిల్లా రైతుసమన్వ య సమితి మాజీ జిల్లా అధ్యక్షుడు అంజిరెడ్డి ప్రత్యేకంగా ఆసుపత్రికి వెళ్లి సాయిలు తండ్రిని పరామర్శించా రు.వైద్యుల వద్ద ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకుని,త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యం పొందాలని ఆకాంక్షిం చారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ ఎలాంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.పార్టీ నాయకులు నర్సింలు గౌడ్, గాండ్ల కృష్ణ, బోడా చందర్, రమేష్ యాదవ్, డి.సాయి లు,సాకలి సాయిలు, సంజయ్ తదితరులు కూడా హాజరయ్యారు.

# పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

**సూర్య వేల్పూర్**



మండలంలోని కుకునూరు పాఠశాలను మండల విద్యాశాఖ అధికారిణి రేణుక కుకునూరు ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకుని విగ్రహాలను పరిశీలించి, విద్యార్థులను అభినందించి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందించారు. అనంతరం గత కొద్దిరోజులుగా డిప్యూటేషన్ పై వచ్చి,హింది విద్యాబోధన చేస్తున్న స్కూల్ అసిస్టెంట్ హిందీ భాషోపాధ్యాయుడు శ్రీనివాస్ రావు గారి యొక్క డిప్యూటేషన్ నేటితో పాఠశాలలో ముగియ నున్నందున వారిని పాఠ శాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. హరిచరణ్ మరియు మండల విద్యాశాఖ అధికారిణి రేణుక మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి సేవలను కొనియాడి, ఘనంగా శాలువతో సత్కరించారు. ఎంఈఓ రేణుక మాట్లాడుతూ పచ్చదనం -పరిశుభ్రత మరియు అడ్మినిస్ట్రేషన్ లో పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఆదర్శప్రాయులని టి. హరిచరణ్ పాఠశాల విద్యాభివృద్ధిపై చేపట్టిన అనేక విషయాల్లో ఎంతోమంది ప్రధానోపాధ్యాయులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఏర్పాటుచేసిన పండ్ల చెట్లను ఎంఈఓ రేణుక, ప్రధానోపాధ్యాయులు టి హరిచరణ్ నాటారు.అనంతరం మండల విద్యాశాఖ అధికారిణి రేణుక పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు టి.హరిచరణ్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పతాని గంగాధర్,జి. రవీంధర్, శ్రీధర్ రావు, చరణ్ దాస్, మల్కన్న నాగరాజు, అశోక్,శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మైలారం గ్రామంలో మట్టి గణపతుల పంపిణీ

**సూర్య నస్రుల్లాబాద్**



నసురుల్లాబాద్ మండలం మైలారం గ్రామంలో ఎంఎస్సీ మాజి చైర్మన్ పెరిక శ్రీనివాస్ మంగళవారం మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని,మట్టి గణపతులవాడకం, భవిష్యత్ తరాలకు ఆరో గ్య కరమైన వాతావరణం అందుతుందని పేర్కొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే గణపతులు నీటి వనరులను కలుషితం చేస్తా యని,ఆ గణపతుల కంటే మట్టి గణపతులు పూజించాలి అని ప్రజలకు అవగా హన కల్పించారు.మట్టి గణపతుల పూజ ద్వారా మన సంప్రదా యాలు కాపాడ బడటమే కాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈ వినాయక చవితి సందర్భంగా మట్టి గణపతు లను ఇంటికి తీసుకెళ్లి పూజలు జరిపి పర్యావరణ హితంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్ర మంలో లింగం గాడ్, రమేష్ యాదవ్, దడిగ చిన్న గంగారం,సాయిలం యాదవ్, గడ్డం సాయిలు,జగన్,అయ్యనాల కాశీరాం, భాస్కర్ తదితరులు పాల్గొ న్నారు. గ్రామ ప్రజలు మట్టి గణపతులను స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు.

# ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య- నవీపేట్**



మండల కేంద్రంలో గల రేణుక మాత ఎల్లమ్మ ఆలయం చుట్టు 3 లక్షల రూపాయల వ్యయంతో ప్రహరీ గోడ నిర్మాణానికి భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, మేడపాటి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహి ంచారు. ఈ నిధులను స్థానిక పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఎంపీ నిధుల నుండి మంజూరు చేశారు. కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ. భక్తుల సౌకర్యార్థం, ఆలయ భద్రత కోసం స్థానిక పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి ఎంపీ నిధులు మంజూరు చేయడం చాలా సంతోషక రమని అందుకు వారికి హృదయపూర్వకంగా గౌడ సంఘం, మండల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపు కుంటున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షులు ద్యాగ సరీన్, జిల్లా కార్యదర్శి మైస రాద, ఐటీ ఇంచార్జ్ పిల్లి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ గౌడ్, భూషణ్, బీజేవైఎం మండల అధ్యక్షులు బండారి రాజశేఖర్, టెలికాం డైరెక్టర్ రమణ, సీనియర్ నాయకులు పుట్ట శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, గణేష్, రాము, భాను గౌడ్, గోపాల్, మంత సాయన్న, సందీప్, వీరేందర్, రమేష్, కమిటీ సభ్యులు సాయిబాబా, గంగాధర్, సుభాష్, సందీప్, సురేష్, నరేష్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోర్లం పాఠశాలలో మట్టి గణపతుల తయారీ

**సూర్య బాన్సువాడ రూరల్**



బోర్లం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయంగా మట్టి గణపతులను తయారు చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు గోపి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాలంటే కేవలం మట్టి గణపతులను మాత్రమే విని యోగించాలని సూచించారు. కృత్రిమంగా తయా రైన గణపతులు పర్యావ రణానికి హానికరం కావడంతో వాటినివాడకూడదని,మట్టి గణపతులు మాత్రం ప్రకృతికి మేలు చేస్తాయని అన్నారు. విద్యార్థులు తయారు చేసిన మట్టి గణపతుల కు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో ఉపాధ్యా యులు అయ్యల సంతోష్, చైతన్య, సత్యనారాయణ పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయనీ కి సన్మానం

**సూర్య వేల్పూర్**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతే లో గణిత ఉపాధ్యాయులుగా పనిచేయుచున్న శ్రీమతి కృష్ణవేణి గజిడెడ్ ప్రధానోపాధ్యాయురాలుగా పదోన్నతి పై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కిసాన్ నగర్ కు వెళ్లిన సందర్భంలో జడ్పీహెచ్ఎస్ మోతే ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మంగళవారం రోజు కృష్ణవేణి ను ఘనంగా వారి పాఠశాలలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వేల్పూర్ మండలం పిఆర్టియు ప్రధాన కార్యదర్శి సి వి నరసింహారావు మరియు ఉపాధ్యాయులు మంచే గణేష్ మహేందర్ రత్నయ్య శ్రావణ శ్రీ కవిత మంచిర్యాల సురేష్ మరియు జడ్పిహెచ్ఎస్ కిసాన్ నగర్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన బోర్లం నాయకులు

**సూర్య బాన్సువాడ రూరల్**



తెలంగాణ రాష్ట్ర క్రీడల మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకా టి శ్రీహరిని బాన్సువాడ మండలం బోర్లం గ్రామ మాజీ ఎంపీటీసీ సభ్యురాలు శ్రీమతి పెద్దపట్లోళ్ల శ్రావణి దేవేందర్ రెడ్డి మంగళ వారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పలు అభ్యర్థనలు చేశారు. బోర్ల ం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల కోసం క్రీడా పరికరాలు, సామాగ్రి కొనుగోలుకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మంత్రి శ్రీహరి సానుకూలంగా స్పందించి త్వరలోనే అవసరమైన క్రీడా సామగ్రిని సమ కూరు స్తానని హామీ ఇచ్చారు.అలాగే బోర్లం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మినీ వెటర్నరీ సబ్ సెంటర్ ఏర్పాటు చేయా లని కోరగా, దీనిపై కూడా మంత్రి సానుకూలంగా స్పందించి తప్పకుండా మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారనీ ఆమె తెలిపారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మన్నే విటల్, పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ సీనియర్ నాయకులు, బోర్లం మాజీ సదర్స్ దడిగే అహ్మద్, షేక్ మహ బూబ్, కాంగ్రెస్ యువనాయకుడు గుజ్జరి రంజిత్‌కుమార్ పాల్గొన్నారు.

# నిబంధనల మేరకు ఇంటి నిర్మాణం చేపట్టాలి

**- ప్రత్యేక అధికారి దయానంద్**

**సూర్య నస్రుల్లాబాద్.**



నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇళ్లను ప్రత్యేక అధికారి దయానంద్ మంగళ వారం పరిశీలించారు. ఇల్లు మంజూరైన లబ్ధిదారు లందరూ ఇంటినిర్మాణం చేపట్టేందుకు సిద్ధంగా ఉండాలన్నారు ప్రతి లబ్ధిదారుడు 400 స్క్వేర్ ఫీట్ కు తగ్గకుండా 600 స్క్వేర్ ఫీట్ కు పెరగకుండా ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. గ్రామంలో నిర్మాణం చేపట్టబోయే ఇళ్లకు కొన్ని మార్పులు చేసామన్నారు. ప్రస్తుతం 42 ఇండ్లకు మార్పులు జరిగాయన్నారు. నిరుపేదలు త్వరగా నిర్మించుకోవడానికి ఉత్తమంగా ఉన్నారని ఆయన తెలిపారు. వీరికి బిల్లులు వచ్చే విధంగా చూస్తామని అన్నారు. గ్రామ కార్యదర్శి రాజేష్, కారోబార్ రతన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

**సూర్య మోపాల్**

ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ, ప్రతి నిధులు డిమాండ్ చేసారు మోపాల్ జడ్పిఎచ్ఎస్ లో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విద్యార్థి పోరుబాట నిర్వహించారు. నషీర్, వైష్ణవి, శ్రావణి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య కమిటీ ఎన్నిక

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలో తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్య కమిటీ ఎన్నిక. స్థానిక పర్ణిక ప్యాలెస్ లో ఈరోజు తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ డిగ్రీ మరియు పీజీ కళాశాల యాజమాన్య కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో ఉన్న అన్ని ప్రైవేట్ కళాశాల నుండి మేనేజ్మెంట్ కరస్పాండెంట్స్ రావడం జరిగింది. ఇందులో భాగంగా అధ్యక్షులు గా ఆర్కే గ్రూప్ ఆఫ్ కరస్పాండెంట్ సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సెక్రటరీగా ఎన్




సుధాకర్ కేర్ కళాశాల నిజామాబాద్, కోశాధికారిగా శ్రీనివాస్ రాజ్ బోధన్, ఉపాధ్యక్షులుగా అరుణ్ కుమార్ డిచ్ పల్లి,హకీమ్, అసోసియేట్ అధ్యక్షులుగా సంజీవరెడ్డి ఆర్మూర్, జాయింట్ సెక్రటరీగా రాజేశ్వరరావు, కామారెడ్డి నవీన్ కుమార్ ఆర్మూర్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా గురువెంధర్ రెడ్డి కామారెడ్డి, హరి ప్రసాద్ నిజాంబాద్ ని ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఏం జైపాల్ రెడ్డి మాట్లాడుతూ నామీద నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెల్యజేస్తూ రాబోయే కాలంలో ప్రైవేట్ కళాశాల యొక్క సమస్యల పైన ఎల్లవేళలా పరిష్కరించడానికి తోడ్పడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు హరిస్మరణ్ రెడ్డి, మారయ్య గౌడ్ ,శంకర్, సూర్య ప్రకాష్, సృజన్ రెడ్డి, బాలాజీ రావు, ప్రతాప్ రెడ్డి,గిరి తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండల కేంద్రంలో గల పాండురంగ ఫంక్షన్ హాల్ లో మంగళవారం బాల్కొండ మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు తీసుకువెళ్తూ రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎలక్షన్లో కాంగ్రెస్ పార్టీ అనుసరించే విధానాన్ని చర్చించాము స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు, జిల్లా మండల కార్యవర్గ సభ్యులు ముఖ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు,

## నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల తయారీ

**సూర్య వేల్పూర్**




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోతే గ్రామంలో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో మట్టి గణపతి లను విద్యార్థిని విద్యార్థులచే తయారు చేయించి వాటి యొక్క ప్రాధాన్యత మరియు పిఓపి గణపతుల యొక్క వినియోగం వల్ల కలిగే నష్టాలను వాతావరణ కాలుష్యాన్ని విద్యార్థిని విద్యార్థులకు ఎన్జీసి ఇంచార్జ్ పీడీ మంచిర్యాల సురేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు తయారుచేసిన మట్టి గణపతి ప్రతిమలు బాగున్నాయని ప్రశంసించారు. అలాగే విద్యార్థుల ఇండ్లలో మట్టి గణపతి ప్రతిష్టింపజేసి పూజించాలని తెలిపారు. విద్యార్థులకు వినాయకుని యొక్క ప్రతిమలను ఉపాధ్యాయులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంచే గణేష్, మహేందర్, రత్నయ్య, శ్రావణ శ్రీ, కవిత, నరసింహారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## యూత్ అధ్యక్షునిగా శంకర్నాయక్

**- ఘనంగా క్రీడా సన్మానం**

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా బంజారా సేవాలాల్ సమితి ఆధ్వర్యంలో యువజన విభాగానికి క్రెడా సభ్యుడు పాల్య శంకర్ నాయక్ ను ఏకగ్రీవంగా ఏఐబిఎస్ఎస్ జిల్లా యువజన అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది, ఈ సందర్భంగా శంకర్ నాయక్ ను క్రెడా సభ్యులందరూ కలిసి శాలువతో సత్కరించారు రాబోయే రోజుల్లో మరిన్ని పదవులు అలంకరించి ఉన్నత శిఖరాలకు చేరాలని అందరూ కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కార్యదర్శిలు ఉపాధ్యక్షులు సలహాదారులు సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**




వినాయక చవితిని అందరూ భక్తిశ్రద్ధలతో కోలాహాలంగా జరుపుకుంటారు, ఈ పండుగకు చిన్నదో,పెద్దదో వినాయకుని తెచ్చి పూజించి నిమజ్జనం చేస్తారు. వినాయక చవితి సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినియోగం వద్దని, పర్యావరణహిత మట్టి గణపతులను పూజించాలని కామారెడ్డి ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వృక్ష,రసాయన, అటవీ శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం స్వయంగా తయారు చేసిన మట్టి గణపతులను కళాశాల ప్రవేశ ద్వారం వద్ద స్టాల్ ఏర్పాటు చేసి కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా పట్టణ వాసులకు పంపిణీ చేసినారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాలు వాడటం ద్వారా ప్లాస్టిక్ వినియోగం తగ్గించి పర్యావరణాన్ని కాపాడవచ్చు అని, మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విభాగాల అధిపతులు, అధ్యాపకులు డాక్టర్ దినకర్ చిన్న,డాక్టర్ పి విశ్వప్రసాద్,మానస, రాజశ్రీ, ఎన్ రాములు,డాక్టర్ జి. శ్రీనివాసరావు, డాక్టర్ రాజ్ గంభీర్ రావు, డాక్టర్ శారద, శ్రీనివాస్, రాజేందర్,శ్రీలత, స్వాతి, శ్రీలత, వెన్నెల, వర్షిని,రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధ్యక్షుడి చేతుల మీదుగా నియామక పత్రం

**సూర్య- నవీపేట్**



భారతీయ జనతా పార్టీ ఐటి ఇన్చార్జిగా నియమితులైన మండల వాసి పిల్లి శ్రీకాంత్ కు రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు చేతుల మీదుగా సోమవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ. బిజెపి జిల్లా ఐటీ ఇన్చార్జిగా ఏకాగ్రీవంగా ఎన్నికవ్వడం గర్వంగా ఉందని అందుకు జిల్లా పార్టీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. విద్యార్థి దశ నుండి నేను చేస్తున్నటువంటి ఉద్యమాలు, సేవలు గుర్తించిన ఎంపీ ధర్మపురి అరవింద్, పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, మోహన్ రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు. పార్టీ కోసం, పార్టీ సిద్ధాంతం కోసం, పార్టీ గెలుపు కోసం, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేస్తూ అందరి అభిప్రాయం మేరకు పార్టీ అధిష్టానం సూచనల మేరకు పని చేస్తానని అన్నారు.

## రాజంపేటలో వైన్స్ ఘర్షణ కలకలం

**సూర్య రాజంపేట**



రాజంపేట చంద్ర వైన్స్ పర్మిట్ వద్ద సోమవారం రాత్రి ఘర్షణ చోటుచేసుకుంది. వైన్స్ యజమాని శిరీష్ గౌడ్ తన అనుచరులతో కలిసి పిట్ల లింగం అనే రాజంపేట గ్రామస్తుడిపై కార్లతో దాడి చేసినట్టు బాధితుడు పోలీసులకు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పిట్ల లింగం మాట్లాడుతూ.. తనపై అకారణంగా దాడి చేసిన వైన్స్ యజమానిపై తన అనుచరులపై పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

## మట్టి గణపతి విగ్రహాల వితరణ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల యోగ భవన్లో జి నర్సింహుల దంపతుల చేతుల మీదుగా మట్టి గణపతులను ప్రకృతిని పరిరక్షించే ఉద్దేశంతో, ఈ సంవత్సరం వినాయక చవితి సందర్భంగా పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపి ణీ చేయడం జరిగింది. మట్టితో తయారైన ఈ విగ్రహాలు నదులు, చెరువు ల కాలుష్యాన్ని నివారించడమే కాకుండా, భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పరిసరాలను అందించడంలో సహాయపడతాయి. ఈ కార్యక్ర మంలో ఈ యొక్క రామ్ రెడ్డి జిల్లా యోగాసనా స్పోర్ట్స్ సబ్ స్టేషన్ అధ్యక్షులు బి.రఘు కుమార్ పి అంజయ్య ఏ రమేష్ కె ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ శోభాయాత్ర రూట్ మ్యాప్ పరిశీలించిన ఎస్పీ రాజేష్ చంద్ర

**సూర్య బాన్సువాడ.**



శోభాయాత్ర మార్గంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. బాన్సువాడ పట్టణంలో గణేష్ నిమజ్జన శోభాయాత్ర శాంతి యుతంగా నిర్వహించేందుకు మంగళవారం సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ విట్టల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ పెద్దలతో కలిసి శోభాయాత్ర రూట్ మ్యాప్ను ఆయన పరిశీలించారు. కల్కి చెరువు పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యుత్ తీగలు, వీధి దీపాలు తదితర అంశాలను సమీక్షించా రు. ప్రజలు శాంతియుతంగా నిమజ్జనం ఉత్సవాల నునిర్వహించుకోవాలనిసూచించారు. భద్రతా పరంగా శోభాయాత్రలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శోభాయాత్రలో పాల్గొనేవారు అధికారులతో సహకరించి పండుగను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిఐ అశోక్, మాసానీ శ్రీనివాస్ రెడ్డి, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేసిన వ్యక్తికి మూడు రోజుల జైలు శిక్ష

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి సమయములో పలు మార్లు డయల్ 100 కు ఫోన్ చేసి మిస్ యూస్ చేస్తూ న్యూసెన్స్ చేసి పోలీసుల సమయాన్ని వృధా చేసిన వేల్పూర్ మండలం పడగల్ గ్రామానికి చెందిన మీసాల షభరిష్ కు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు వేల్పూర్ ఎస్సై బి. సంజీవ్ తెలిపారు. 100కు అనవసరంగా పలుమార్లు ఫోన్ చేసి న్యూసెన్స్ క్రియేట్ చేసిన శబరీష్ పై తొలుత కేసు నమోదు చేసినట్లు తదుపరి ఆ వ్యక్తిని ఆర్మూర్ కోర్టులో హాజరుపరచగా ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గట్టు గంగాధర్ మూడు రోజుల సాధారణ జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. డయల్ 100 ప్రజల అత్యవసర అవసరాల కోసం ఏర్పాటు చేసిన సదుపాయం అని ఆకతాయిలు పదేపదే ఫోన్లు చేస్తూ ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇబ్బందుల్లో ఉన్నవారు సహాయం కోసం ఈ నంబరుకు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందిస్తామని కానీ ఇలాంటి ఆకతాయిలవల్ల ఇబ్బందికర పరిస్థితి ఏర్పడడంతో అరెస్టు చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. అలాంటి సదుపాయాన్ని దుర్వినియోగం చేస్తే తప్పక కఠిన చర్యలు తీసుకుంటాం అని వేల్పూర్ ఎస్సై బి. సంజీవ్ తెలిపారు.

## ముగ్గురికి జైలు శిక్ష

**సూర్య - నవీపేట్**



పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భాగంగా మద్యం సేవించి వాహనలు నడుపుతు పట్టుబడిన అభంగపట్నం గ్రామానికి చెందిన మల్లెల సాయికుమార్, నాగేపూర్ గ్రామానికి చెందిన రవి, మద్దేపల్లి గ్రామానికి చెందిన మూడ్ వసంత్ లను మంగళవారం కోర్టులో హాజరుపరచగా స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్జహాన్ బేగం సాయికుమార్ కు 7 రోజులు, రవి కి 4 రోజులు, వసంత్ కు 3 రోజుల చొప్పున జైలు శిక్ష విధించడం జరిగిందని ఎస్ఐ సిహెచ్ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. తాగి వాహనాలు నడపడం చట్టరీత్య నేరమని మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాల నూతన కార్యవర్గం ఏర్పాటు

## - ప్రధాన కార్యదర్శిగా నరాల సుధాకర్

**సూర్య ఇందూర్:**

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేటు కళాశాలల యాజమాన్య నూతన కార్యవర్గాన్ని ఈ రోజు కామారెడ్డిలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కామారెడ్డి ఆర్కే కాలేజీ సీయీవో జయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కేర్ డిగ్రీ కళాశాల అధినేత నరాల సుధాకర్ ను, కోశాధికారిగా బోధన్ మీమ్స్ డిగ్రీ కాలేజీ యజమాని శ్రీనివాస్ రాజును, ఉపాధ్యక్షులుగా డిచ్పల్లి ఎస్పీఆర్ కాలేజీ యజమాని అరుణ్ రెడ్డి, బాన్సువాడ శశాంక్ డిగ్రీ యజమాని సయ్యద్ హకీం ను సంయుక్త కార్యదర్శిగా సిద్దార్థ కాలేజి నవీన్ ను మరియు లీగల్ అడ్వైజర్ గా ప్రముఖ న్యాయవాది మాజీ పీపీ రాజేందర్ రెడ్డి ని



ఎన్నుకున్నారు. గత అధ్యక్ష కార్యదర్శులుగా పనిచేసిన హరిప్రసాద్, సంజీవరెడ్డి ల వీడ్కోలు సందర్భంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ప్రైవేటు కాలేజీల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నారు. అసోసియేట్ ప్రధాన కార్యదర్శి నరాల సుధాకర్ మాట్లాడుతూ ప్రైవేటు డిగ్రీ కళాశాలలు చాలా సమస్యలను ఎదుర్కొంటున్నాయని అన్నారు. చాలా కాలేజీలు మూత పడుతున్నాయని అన్నారు. కాలేజీలకు మునుపటి వైభవాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామని నరాల సుధాకర్ అన్నారు. ఎన్నికల అధికారులుగా, కామారెడ్డి కాలేజి హరిస్మరణ్, బోధన్ ఉషోదయ కళాశాల సూర్యప్రకాశ్, ఆర్మూర్ నరేంద్ర కళాశాల శంకర్ ఎన్నికలు సజావుగా సాగేందుకు కృషి చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో మారయ్య గౌడ్, హరి ప్రసాద్, సుజన్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, సంజీవ్, బాలాజీ, హకీం, విజయ్, గిరి, నవీన్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి సంఘ సభ్యురాలు వ్యాపారవేత్తగా ఎదగాలి

## - డిఆర్డిఓ పిడి సురేందర్

**సూర్య,లింగంపేట్**



ప్రతి మహిళా సంఘ సభ్యురాలు వ్యాపారవేత్తగా ఎదగడానికి సంఘాల ద్వారా రుణాలు అందిస్తున్నట్లు డిఆర్డిఓ పిడి సురేందర్ తెలిపారు. ఆయన మంగళవారం లింగంపేట్ మండల ఇందిరా క్రాంతి భవనంలో మండల సమైఖ్య సమా వేశానికి హాజరై సమావేశం ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగా మంజూరైన ఐటిఐ, ఏటీసీ సెంటర్లలో ప్రస్తుత కాలానికి అనుగుణంగా ఉపాధి అవకా శాలు కల్పిస్తున్న కొత్త కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. గ్రామాల్లో 10 వ తరగతి పూర్తి చేసి చదువు మానేసిన వారు ఐటిఐ కోర్సుల్లో చేరడానికి అర్హులన్నారు. మహిళ సంఘం లో గ్రామంలో మిగిలిపోయిన కొత్త వారితో మహిళా సంఘాలు,దివ్యాంగుల సంఘాలు, వృద్ధుల సంఘాలు, కిశోర బాలికల సంఘాలు ఏర్పాటు చేస్తున్నమన్నారు. ఈనెల 30వ తేదీ లోపు సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపాధిహామీ ద్వారా సంఘా సభ్యులకు గేదెల షెడ్లు,మేకల షెడ్లు, అజోల,ఇంకుడు గుంతలు, మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఏటిసి క్యాలెండర్ ఆవి ష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి,జిల్లా సూక్ష్మ పరిశ్రమల అధికారులు, ఎంపీడీవో నరేష్, ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ కనకయ్య, డిప్యూటీ డైరెక్టర్ డైరెక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ స్పెషల్ ఆఫీసర్ నిజాంబాద్ నరసయ్య,డిపిఎంలు శ్రీనివాస్, సాయిలు,సురేష్,ఏపీఎంలు వినోద్, రాజేందర్, సీసీలు,మండల సమైఖ్య అధ్యక్షురాలు గడ్డం సులోచన వివిధ గ్రామా సంఘాల అధ్యక్షురాల్లు,స్వేప్ సిఆర్పిలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల విద్యార్థులకు సినిమా సందర్శన

**సూర్య కామారెడ్డి,**




కామారెడ్డి లోని శ్రీ చైతన్య z స్కూల్. చదువులతోపాటు పిల్లలకు కావలసిన నైపుణ్యం అందించడానికి . ప్రిన్సిపల్ జన్సిక సూచనల మేరకు. ప్రముఖ నటుడు ప్రభుదేవా xనటించిన....మిస్టర్ భూతం.. కామారెడ్డి దర్శన్ థియేటర్లో చూపించడం జరిగింది సినిమా చూసిన తర్వాత పిల్లలు ఆనందంతో వాళ్లు వాళ్ల ఆనందాన్ని పంచుకున్నాను సమాజంలో జరుగు తున్న విషయాలు కళ్లకు కట్టినట్టుగా సినిమాలో చూపించినట్టు పిల్లలకు అర్థమయ్యే విధంగా సినిమా ఉంది అని చెప్పుకొచ్చారు. ఎదుటివారిని కించపరచకూడదని. అందరితో స్నేహభావంతో. ఉండాలి వాళ్ల కుటుం బాలతో ఎలా ఉండాలో సినిమా చూసిన తర్వాత మాకు ఇంకా బాగా తెలిసిందని పిల్లలు తెలియజేశారు. దీనిలో స్కూల్ ఇంచార్జ్ జయశ్రీ ఉపాధ్యాయులు. దాదాపు 220. విద్యార్థి విద్యార్థినులు సినిమా వీక్షించారని తెలియజేశారు.

# పర్యావరణ పరిరక్షణకు ఆదర్శం కిడ్స్ పార్క్ పాఠశాల

**సూర్య మోపాల్**




పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులనే పూజించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు బదులుగా మట్టి వినాయకులనే వాడాలని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో నేను సైతం అంటూ ముందుకొచ్చింది కిడ్స్ పార్క్ స్కూల్. సిరికొండ మండలంలో విద్యార్థులు స్వయంగా చేసిన వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సిరికొండ మండలంలో కిడ్స్ పార్క్ స్కూల్ విద్యార్థులు స్వయంగా చిట్టి చిట్టి చేతులతో బొజ్జ గణపయ్యలను తయారు చేసి పలు ప్రభుత్వ కార్యాలయాల్లో పంపించేశారు. దానితోపాటు కాంగ్రెస్ డిసిసి ప్రధాన కార్యదర్శి వెలుమల భాస్కర్ రెడ్డి కి తాము చేసిన మట్టి గణపతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వెలుమల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నపిల్లలు మట్టి గణపతులను చేసి పంపిణీ చేయడం పట్ల వారికి అభినందనలు తెలిపారు. విద్యార్థులు మట్టి వినాయకులను పూజించాలని అవగాహన కల్పిస్తూ మట్టి గణపతులను పంపిణీ చేయడం పట్ల పాఠశాలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కరస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ మాట్లాడుతూ చిన్నారులకు మట్టి వినాయక విగ్రహాల వినియోగంపై అవగాహన కల్పించారు. వినాయక చవితి వస్తుందంటే పిల్లల సందడి మొదలవుతుంది. ప్రకృతికి అర్థం చెప్పే ఈ పండగ రోజున వినాయకుడి ప్రతిమని పూజించడం ఆనవాయితీ. అయితే రంగురంగుల వినాయకుడు అంటూ రసాయన విగ్రహాలు కాలుష్య కొరలుగా మారుతున్నాయి .నీరు, గాలి ,వాతావరణం కాలుష్యం కాకుండా పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల బదులుగా మట్టి వినాయకులనే వాడాలని కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఆసిఫ్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పిసిసి కార్యదర్శి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలో 14వ వార్డులో పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం చాలా బ్రహ్మాండంగా జరిగింది. కాలనీలో భక్తులందరూ వచ్చి మట్టి వినాయకుడిని స్వీకరించి ధన్యవాదాలు తెలియజేసి , ఆ దేవుని ఆశీర్వాదాలు ఉండాలని ఆశీర్వదించి రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉండాలని మరిన్ని పదవులు అలంకరించాలని ఆభగవంతుని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో కంపరి శ్రీనివాస్ కోటేష్ శ్రీను శ్రీకాంత్ గోపి కాలనీవాసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ లో చేరిన సామాజిక సేవకుడు

**సూర్య- బిక్కనూర్**



బిక్కనూర్ మండల కేంద్రానికి చెందిన సామాజిక సేవకుడు పెద్ద బచ్చగారి జ్ఞానప్రకాష్ రెడ్డి మంగళవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ మండలంలో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టిన జ్ఞాన ప్రకాష్ రెడ్డికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుల పంపిణీ

**సూర్య బీబీపేట్**



మండల కేంద్రంలోని లో చత్రపతి శివాజీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎస్సై ప్రభాకర్ హాజరయ్యారు. చత్రపతి యూత్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ పెరమండ్ల మాట్లాడుతూ మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుదాంపర్యావరణాన్ని మనం కాపాడితే మనల్ని పర్యావరణం కాపాడుతుంది అని అన్నారు. ఈ సారి 20 రూపాయలు టోకెన్ సిస్టం పెట్టి మట్టి గణపతి విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమం లో చత్రపతి శివాజీ ఫౌండేషన్ సభ్యులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడి.. న్యాయవాది పరిషత్ ఖండన

**సూర్య ఇందూర్**



కుకట్పల్లి బార్ అసోసియేషన్ అడ్వకేట్ తన్నేరు శ్రీకాంత్ తన కోర్టు విధి నిర్వహణ అమలు చేస్తూ ఉండగా జరిగిన క్రూర దాడిని న్యాయవాది పరిషత్ నిజామాబాద్ శాఖ తీవ్రంగా ఖండిస్తోంది. న్యాయవాదిపై దాడి జరగడం అనేది న్యాయ వ్యవస్థ గౌరవాన్ని, కోర్టుల అధికారం పట్ల చేసిన దారుణమైన సవాలుగా మేము భావిస్తున్నాము. ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదుల పై దాడులు పెరిగిపోవడం ఆందోళన కలిగిస్తుందని దాడికి బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేసి నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అడ్వకేట్స్ ప్రొటెక్షన్ చట్టంను తక్షణం అమల్లోకి తేవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేటున్నాము.

# కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య- నవీపేట్**



మండలంలో గల అబ్బాపూర్ (ఎం) గ్రామంలో గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో నూతనంగా కట్టమైసమ్మ ఆలయాన్ని నిర్మించి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి, బలుల అర్పించారు. పాడి పంటలు బాగుండి ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు తీర్చుకున్నారు. గంగపుత్ర సంఘం నాయకులు మాట్లాడుతూ. అబ్బాపూర్ (ఏం) అభంగపట్నం గ్రామాలకు సంబంధించి అభంగపట్నం శివారులో గల కట్ట మైసమ్మ దేవాలయంలో గతంలో పూజలు నిర్వహించేవారిమని. 29 సంవత్సరాల క్రితం ఎర్రకుంట చెరువు పంచాయతీ ఏర్పడడంతో అక్కడ పూజలు చేయడం మానేశామని అన్నారు. ప్రస్తుతం 29 సంవత్సరాల తర్వాత నూతనంగా అబ్బాపూర్ (ఏం) గ్రామ శివారులో మంగళవారం కట్ట మైసమ్మ ఆలయం నిర్మించి చెరువులను, గంగపుత్రులను, గ్రామస్తులను కట్ట మైసమ్మ తల్లి చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు నిర్వహించామని తెలిపారు.

# వేల్పూర్ లో పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని నలుగురు పేకాటరాయుళ్లను అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ సంజీవ్ తెలిపారు. పక్క సమాచారం మేరకు పేకాట ఆడుతున్నట్టుగా తెలియడంతో దాడి చేసి పట్టుకున్నామన్నారు. వీరి నుంచి 5000 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

# ఆర్ ఆర్ పౌండేషన్ చేయూత

**సూర్య మాక్లూర్**



మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన పరసోల సత్తెమ్మ సోమవారం మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బీజేపీ నాయకుల ద్వారా తెలుసుకొని ఆర్ ఆర్ పౌండేషన్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ రెడ్డి,బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# బహరేన్ జైలు నుంచి ఐదుగురిని విడిపించండి

**- సీఎం ప్రవాసీ ప్రజావాణి ని ఆశ్రయించిన నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు**

**-ముగ్గురు నిజామాబాద్, ఒకరు జగిత్యాల, మరొకరు రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

బహరేన్‌లో రెండేళ్ళ జైలుశిక్ష విధించబడిన ఐదుగురు తెలంగాణ కార్మికుల కుటుంబ సభ్యులలో నలుగురి తల్లులు, ఒకరి చెల్లెలు సహాయం కోసం మంగళవారం హైదరాబాద్‌లోని 'సీఎం ప్రవాసీ ప్రజావాణి' ని ఆశ్రయించారు. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే Dr. ఆర్. భూపతి రెడ్డి సూచన మేరకు వారు ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పేరిట అందరుకల్సి ఒక ఉమ్మడి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ ఛైర్మన్, అంబాసిడర్ డా. బిఎం వినోద్ కుమార్, వైస్ ఛైర్మన్ మంద భీంరెడ్డి లు గల్ఫ్ కుటుంబాలను సీఎం ప్రజావాణి నోడల్ అధికారి దివ్యా దేవరాజన్ వద్దకు తీసికెళ్లి సమస్య తీవ్రతను వివరించారు. వారి గోడు విన్న వెంటనే ఆమె సీఎంఓ లో కీలక అధికారి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ వి. శేషాద్రి దృష్టికి ఈ సమస్యను తీసికెళ్లారు. గల్ఫ్ కుటుంబాల వెంట బొజ్జ అమరేందర్ రెడ్డి, బషీర్ అహ్మద్, మోత్కూరి నవీన్ గౌడ్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. గడువు తీరిన ఆహార ఉత్పత్తుల తేదీలను ఫోర్జరీ చేసి మార్చడం, నిల్వ,



మార్కెటింగ్, అమ్మకం చేసిన ఆహార భద్రతా కేసులో... ముగ్గురికి మూడేళ్లు, 19 మందికి రెండేళ్ల జైలుశిక్ష విధించిన సంఘటన ఇటీవల బహరేన్ లో జరిగింది. వీరిలో నిజామాబాద్ జిల్లా, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంకు చెందిన నకిడి లింబాద్రి (డిచ్పల్లి), కర్రోల్ల లక్ష్మినర్సింహ (మల్లారం), తిమ్మజడ సంతోష్ (తిర్మన్ పల్లి) మరియు జగిత్యాల జిల్లాకు చెందిన గోవింద్ రాకేష్ (రత్నాపూర్), రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన బంటు బాబు (కొండాపూర్) అనే ఐదుగురు యువకులు ఉన్నారు.గోదాములో ఆహార ఉత్పత్తులపై లేబుళ్లు తొలగించి, కొత్త తేదీలతో స్టిక్కర్లు అతికించడానికి కంపెనీ యాజమాన్యం కార్మికులను ఉపయోగించి వారి జీవితాలను అంధకారంలోకి నెట్టివేసిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. యాజమాన్యం చెప్పినట్లు డ్యూటీ చేయడం, చేసే పని మంచో... చెడో అవగాహన లేకపోవడం, ప్రవాసీ కార్మికుల పాలిట శాపమైందని వారు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని బహరేన్ లోని ఇండియన్ ఎంబసీ ద్వారా జైల్లో ఉన్న కార్మికులకు న్యాయ సహాయం (లీగల్ ఎయిడ్) అందించాలని కోరారు. బహరేన్ లోని తెలంగాణ సామాజిక సేవకులు కోటగిరి నవీన్ ఇండియన్ ఎంబసీ ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చారని వారు తెలిపారు. యజమాని ఒత్తిడి వలన అమాయ కులైన కార్మికులు విధులు నిర్వర్తించిన విష యాన్ని గమనించాలని, ప్రత్యేక కేసుగా పరిగణించి వారికి లి"క్షమాబిక్ష"లి లభించేలా చూడాలని బాధితుల కుటుంబ సభ్యులు నకిడి గంగామణి (డిచపల్లి), కర్రోల్ల సరస్వతి (మల్లారం), తిమ్మ జడ నర్సవ్వ (తిర్మన్ పల్లి), గోవింద్ విజయ (రత్నాపూర్), బట్టు స్నేహ (కొండాపూర్) లు కోరారు.

## గడ్కోల్ లో రేషన్ కార్డు లా పంపిణి

**సూర్య మోపాల్**



సిరికొండ మండల ము గాడ్కోల్ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డ్ పంపిణీ కార్యక్రమంలో భాగం గా ఈ రోజు గాడ్కోల్ గ్రామంలో 235 రేషన్ కార్డ్ ల లబ్ధిదారులకు డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి , గ్రామ సెక్రెటరీ మధుమ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి గారు మాట్లాడుతూ గత BRS ప్రభుత్వం వారి పాలనాలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ చేయలేదని కాంగ్రెస్ గవ ర్నమెంట్ వచ్చిన 18 నెలలోనే లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరు చేయడం జరిగింది. ఇటువంటి అద్భుత కార్యక్రమాలు చేపడుతున్న రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి కీ, నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు ఆర్" భూప తిరెడ్డీ కి ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంచందర్ రెడ్డి, ఏం సంతోష్ నాయక్, AMC డైరెక్టర్ సంపత్ రెడ్డి, భానుచందర్ కిషోర్ గౌడ్ రాజేందర్ గొల్ల లింబన్న జై భాస్కర్ బసంత్ చాకలి గంగాధర్ కోమటి గంగాధర్ డిల్లర్ బాలయ్య అఖిల్, గడీల శ్రీనివాస్, మనోజ్ డాక్య నాయక్,సుమన్, వీడీసీ చైర్మన్ సంజీవ్, మరియు గ్రామ కమిటీ సభ్యులు గొల్ల నవీన్, చిలుకూరి ప్రసాద్, గంగారెడ్డి, సురేందేర్, గంగ బాబు, వడ్ల బాలరాజు, రాజేశ్వర్,తల్లారి హేమంత్ గాడ్కోల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం సొసైటీ ఎదుట రైతుల ఆందోళన

**సూర్య- బిక్కనూర్**




మండలంలోని కాచాపూర్ గ్రామ సింగిల్ విండో సొసైటీ కార్యాలయ ఆవరణలో యూరియా కోసం రైతులు మంగళవారం ఆందోళన నిర్వహిం చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి పంటకు అత్యవసర పరిస్థితుల్లో యూరియా అవసరం ఉన్న సొసైటీ సిబ్బంది పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వెంటనే రైతులకు సరిపడా యూరియా అందించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రైతులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు

## సినీ దర్శకుడిగా రాణిస్తున్న భిక్కనూరు యువకుడు మద్దెల రాజు

**– 'వినరా ఓ వేమ' సినిమాకు డైరెక్షన్**

**సూర్యఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామానికి చెందిన మద్దెల రాజు అనే యువకుడు ఇప్పుడు ఇప్పుడే సినీ దర్శకత్వంలో రాణిస్తున్నాడు. చిన్నతనం నుంచి సినిమాల పట్ల ఉన్న ఆకర్షణతో గత కొన్ని సంవత్సరాలుగా పలువురు దర్శకుల దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే పల్సర్ బైక్ రమణ హీరోగా 'వినరా ఓ వేమ' అనే సినిమాకు ఝాన్సీ సురేష్ క్రియేషన్స్ లో మద్దెల రాజు దర్శకత్వం చేపడుతున్నారు. ఈ సందర్భంగా మధ్యలో రాజు సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ... వినరా ఓ వేమ సినిమాలో ప్రశాంత్ గురువాన, వైష్ణవి, రితిక్, యమునా తారక్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సినిమాకు తరుణ్ రానా ప్రతాప్ సంగీతం అందించగా పవన్ రాచకొండ చాయాగ్రహణం మోహన్ కుర్లపాటి ఎడిటర్ పని చేశారన్నారు. ఈ సినిమా గ్రామీణ వాతావరణం లో తెరకెక్కిస్తున్నట్లు ఆయన తెలిపారు. కులం, గౌరవం, అహంకారం, మధ్య నడిచే ప్రేమ కథ ఈ సినిమాలో ఉంటుందన్నారు. తమ గ్రామానికి చెందిన యువకుడు సినిమా రంగంలో రాణిస్తూ ఉండడంతో భిక్కనూరు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అతను భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు అందుకోవాలని వారు ఆకాంక్షిస్తున్నారు.

## బామ్ సేఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**సూర్య వేల్పూర్**



బామ్ సేఫ్ రాష్ట్ర 12వ మహాసభ లను విజయవంతం చేయాలని భారతీయ యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు రఘువీర్ కోరారు. వేల్పూర్ మండల ంలోని స్థానికు లతో కలిసి మహాసభల వాల్ పోస్టర్ను ఆయన ఆవిష్కరించి మాట్లా డారు. ఈ నెల 31న కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించే బామ్ సేఫ్ మహా సభలకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు. వేల్పూర్ అఖిలేష్, సోమిడి మహేందర్ ఎన్ బి ఎస్ సభ్యులు, శ్రీనివాస్ మాజీ చాకలి సంఘ నాయకులు,మాధావన్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వినాయక విగ్రహాల పంపిణీ

**సూర్య- బిక్కనూర్**




మండల కేంద్రంలో మంగళవారం చత్రపతి శివాజీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ పెరమాండ్లు సౌజన్యంతో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని,300 లకుపైగా మట్టి వినాయక ప్రతిమలను రామదండు ప్రతినిధులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం చత్రపతి శివాజీ ఫౌండే షన్ ఆధ్వర్యంలో 12 సంవత్సరాలుగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు సహకరించి మట్టి వినాయకులను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో రామదండు సభ్యులు చల్ల లక్ష్మణ్, పబ్బ కిరణ్, గొల్ల రమేష్ ,తమ్మలి సాయికుమార్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**సూర్య- బిక్కనూర్**



వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ చెప్పారు. మంగళవారం వినాయక మండప నిర్వాహకులతో స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మండప నిర్వాహకులు మండపాల వద్ద తగిన ఏర్పాట్లు చేసుకోవాలని, ఉత్సవాలలో డీజే సౌండ్ ను నిషేధించడం జరిగిందని, ఎవరైనా పోలీస్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఆంజనేయులు, విద్యుత్ శాఖ ఏఈ సంకీర్త్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలయ్య, మండలంలోని వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు

## మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి ..!

**- ప్రధానోపాధ్యాయుడు నరసింహులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని స్థానిక ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం బాలికల పాఠశాల ముందు విద్యార్థినిలచే వినాయకులను మట్టితో తయారుచేసి పంపిణీ చేశారు అనంతరం ప్రధానోపాధ్యాయుడు నర్సింలు , మాట్లాడుతూ పర్యావరణానికి హాని కలగకుండా మట్టితో వినాయక ప్రతిమలు చేసి పూజించాలని పర్యావరణాన్ని కాపాడాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల పాఠశాల నూతన ప్రధానోపాధ్యాయులు నర్సింలు తెలుగు ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి ప్రధానోపాధ్యాయులు నర్సింలు , ఉపాధ్యాయ బృందం లింగమూర్తి, దేవదాస్, దేవేందర్, రామకృష్ణ, ఇస్మాయిల్, భాగ్యలక్ష్మి, మాధురి, మండల పి ఆర్ టి యు అధ్యక్షులు పట్లోల్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి నాయిని. వినయ్ కుమార్ పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ తగిలి అనారోగ్యనికి గుర్రైన కాంగ్రెస్ కార్యకర్త ను పరామర్శించిన భాస్కర్ రెడ్డి

**సూర్య మోపాల్:**



సిరికొండ మండలం మూషీర్ నగర్ గ్రామం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి మన మాలవత్ రాంసింగ్ కాంగ్రెస్ కార్యకర్త కొండాపూర్ గ్రామంలో వారం రోజుల క్రితం కరెంట్ షాక్ తగలడం వలన ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకొని పలకరించడానికి రావడం జరిగింది.మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంపత్, ఎస్టీ సెల్ జిల్లా నాయకులు సంతోష్ నాయక్,గ్రామ శాఖ అధ్యక్షుడు మోహన్,కిషోర్ గౌడ్ రామచందర్, సీనియర్ నాయకులు గజల్ లాల్ నాయక్, గ్రామ ఉప అధ్యక్షుడు గురిజల్ నరేష్,జెనరల్ సెక్రటరీ పిపవత్ జగన్,రమేష్ భట్టు ఉమ్మ పి,పి.నరేష్,రాజు డి,రాములు భట్టు తార కారో బార్ మొతిసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

సూర్య ఇంటర్వ్యూ



- ఎస్సై భార్గవ్ గౌడ్

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

నేటి నుంచి ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలకు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నాగిరెడ్డి పేట్ ఎస్సై భార్గవ్ గౌడ్ సూర్య ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

**సూర్య:** గణేష్ విగ్రహాల ఏర్పాటుకు అనుమతులు తీసుకోవాలా..?

**ఎస్సై:** నిర్వాహకులు విధిగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి. అప్లైచేసిన డౌన్లోడ్ కాపీలను ఒకటి స్థానిక పోలీసుస్టేషన్లో సమర్పించాలి. మరొక కాపీని మండపం వద్ద ఉంచాలి. సంబంధిత అధికారులు తనిఖీ చే యడానికి వస్తే ఆన్లైన్ చేసిన కాఫీని చూయించాలి.

**సూర్య:** గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

**ఎస్సై:** నేటి నుంచి ప్రారంభం కానున్న వినాయక చవితి ఉత్సవాల ఏర్పాటు కోసం ఇప్పటికే మండపాల నిర్వాహకులతో శాంతి కమిటీ ఏర్పాటు చేసి తగిన సూచనలు చేశాం.

**సూర్య:** నిర్వాహకులకు మీరిచ్చే సూచనలు, సలహాలు ఏమిటి..?

**ఎస్సై:** నిర్వాహకులు నియమ నిష్టలతో ఉండాలి. ప్రతి మండపం వద్ద తప్పకుండా కమిటీ సభ్యులు క్రమం తప్పకుండా ఉండాలి. మండపల వద్ద ఎలాంటి మద్యపానం, ఇతర మత్తు పదార్థాలు తీసుకోవద్దు. ప్రశాంత వాతావరణంలో ఉత్సవాల వేడుకలను జరుపుకోవాలి. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు, యువత పోలీసులకు సహకరించాలి.

**సూర్య:** గణేష్ శోభయాత్రలకు డీజేలకు అనుమతి ఉందా..?

**ఎస్సై:** డీజేలకు అనుమతి లేదు. గణేష్ మండపల వద్ద ఉదయం 6గం టల నుంచి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మైక్లు ఉపయోగించాలి. ఎవరైన నింబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.

**సూర్య :** మండలంలో ఎన్ని వినాయక మండపాలు ఏర్పాటు చేస్తున్నారు.?

**ఎస్సై:** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో 80 వినాయక మండపాలు ఏర్పాటు చేస్తున్నారు.

**సూర్య :** గణేష ఉత్సవాలు శాంతియుతంగా జరిగేందుకు ఎలాంటి చర్యలు చేపడుతున్నారు..?

**ఎస్సై :** మండలంలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరిగేందుకు తగు చర్యలు తీసుకుంటున్నాం. ప్రతిరోజు రాత్రి గణేష్ మండపల వద్ద పర్యవేక్షణ నిర్వహిస్తాం,ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తాం.

## జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా 2 క్ రన్

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ ప్రత్యేకల విభాగ ఆధ్వర్యంలో హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి సహకారంతో మేజర్ ధ్యాన్చంద్ జన్మదిన పురస్కరించుకొని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి %ూు ఒ జ% (క్రీడలు) విభాగం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మరియు జిల్లా కలెక్టర్, కామారెడ్డి అనుమతితో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రంగా వెంకటేశ్వర్ గౌడ్ అధ్వర్యంలో జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి సహకారంతో మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినము పురస్కరించుకొని ఈనెల 23 నుంచి 31 వరకు వివిధ రకాల ఈవెంట్స్ నిర్వహిస్తున్నాము ఇందులో భాగంగా తేది:26 న రోజున ఉదయం 07 గంటలకు మునిసిపల్ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు 2కే రన్ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి మరియు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ వీణ కాగడా వెలిగించి పచ్చ జెండా ఊపి ఇట్టి 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఇట్టి కార్యక్రమంలో కామారెడ్డి మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కామారెడ్డి, అధ్యక్షుడు, డా॥జైపాల్ రెడ్డి సెక్రెటరీ డా॥ అనిల్ కుమార్ అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా TNGO,S అధ్యక్షుడు వెంకట్ రెడ్డి హీరాలాల్, SGF కార్యదర్శి, మరియు క్రీడా సంఘాల కార్యదర్శులు, జిల్లా వ్యాయమ ఉపాధ్యయులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఇతర క్రీడా సంఘం అధ్యక్ష/కార్యదర్శులు, కళాశాల విద్యార్థులు, ఆర్మీ శిక్షణ పొందుతున్న యువకులు మరియు తదితరులు సుమారు 100 మంది 2కే రన్ లో తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**సూర్య నస్రుల్లాబాద్**



నస్రుల్లాబాద్ మండల కేంద్రంలోప్రత్యేక అధికారి దయానంద్ జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం అకస్మితంగా తనిఖీలు నిర్వహించారు.పాఠశాలను సందర్శించి విద్యార్థులను పాఠశాల వాతావరణం గురించి అడిగి తెలుసు కున్నారు.పాఠశాలలోని రికార్డు లను రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు విద్యార్థులకు ప్రశ్నలు వేసి జవాబులను రాబట్టే నందుకు ప్రయత్నించారు. నాణ్యతమైన విద్యను అందించాలని సునీతంగా హెచ్చరించారు.అనంతరం మధ్యాహ్నం భోజనం తనిఖీలు చేశారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి హనుమాన్లు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఎంపీ సురేష్ శెట్కార్, చేతుల మీదుగా మట్టి గణపతుల పంపిణీ తో పాటు లడ్డూల పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కాంగ్రెస్ పార్టీ మమ్మద్ షబ్బీర్ అలీ ప్రభుత్వ సలహాదారులు ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాల నుండి ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా జహీరాబాద్ పార్లమెంట్ ఎంపీ సురేష్ శెట్కార్ మరియు ప్రభుత్వ సలహాలు షబ్బీర్ అలీ కామారెడ్డి పట్టణ కేంద్ర ంలోని ప్రతి మండపానికి లడ్డ పంపిణీ కార్యక్రమం చేపడుతు న్నామని మహ్మద్ షబ్బీర్ అలీ వారి తనయుడు ఇలియాస్ మరియు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు మరియు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ గొడుగుల శీను మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేశ్ విగ్రహాలను పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాల యంలో మంగళవారం మున్సిపల్ కమిషనర్ మహేష్ ఆధ్వర్యంలో మట్టి గణపతులను ప్రజలకు ఉచితంగా అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని మట్టి గణపతిని వాడాలని కలెక్టరేట్ కార్యాలయం నుండి మట్టి గణపతు లను పంపించడం జరిగిందని వాటిని మన మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు, మాట్లాడుతూ పర్యావరణ హితమైన మట్టి గణేశ్ విగ్రహాలను సిబ్బందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా, కమిషనర్ మహేష్ పర్యావరణ హితమైన మట్టి విగ్రహాలు ఉపయోగించడం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, రంగు పూసిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ పిఒపి గణేశ్ విగ్రహాల వల్ల ఏర్పడే నీటి కాలుష్యం గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వాసంతి, మున్సిపల్ అధికారులు, అంజయ్య, సూర్య వర్ధన్ గంగాధర్, సుజాత జ్యోతి,, ఆరోగ్య సిబ్బంది,మెప్మా సిబ్బంది కిరణ్, స్వర్ణలత, సోనీ కార్యాలయ పాల్గొన్నారు.

## రేషన్ కమిషన్ చెల్లించాలని డీలర్ల కలెక్టరేట్ ముట్టడి

**- ఐదు నెలలుగా డీలర్ల కమిషన్ చెల్లించడం లేదు**

**-వెంటనే చెల్లించాలని డీలర్ల నిరసన**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



గత ఐదు నెలలుగా రేషన్ డీలర్ల కమిషన్ చెల్లించడం లేదని వెంటనే చెల్లించాలని మంగళవారం నాడు రేషన్ డీలర్లు కామారెడ్డి కలెక్టరేట్ ను ముట్టడించారు. రాష్ట్ర ప్రభుత్వం బియ్యం పంపిణీ చేస్తున్న డీలర్లకు ఐదు నెలల నుండి కమిషన్ ఇవ్వడం లేదని జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులు నాగం సురేందర్ విమర్శించారు. మంగళవారం నాడు జిల్లాలోని కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నారు. వారిని పోలీసులు భారీకేట్లు పెట్టి అడ్డుకున్నారు. డీలర్ల కమిషన్ వెంటనే చెల్లించాలని నినాదాలు చేశారు. కలెక్టర్ గేటు ముందు నిరసన వ్యక్తం చేశారు. కామారెడ్డి జిల్లాలో 577 మంది రేషన్ డీలర్లు ఉన్నారన్నారు. రేషన్ షాపు డీలర్లు లోనికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ప్రతినెల బియ్యం పంపిణీ అయిపోగానే డీలర్లకు కమిషన్ చెల్లించాలన్నారు. ఉద్యోగుల మాదిరిగా ఒకేసారి చెల్లించాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు సురేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సురేందర్ మాజీ అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు, లక్ష్మీపతి యాదవ్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టి బి ముక్త్ భారత్ అభియాన్ పై అవగాహన

**సూర్య మాక్లూర్**



ఆలూరు మండలం కల్లెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల కల్లెడ,చిన్నాపూర్ గ్రామాలలో టి బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో క్యాంప్ నిర్వహించారు.ఈ సందర్భంగా టి బి,ఎక్స్ రే పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ.. టి బి లక్షణాలు ఆ వ్యాధి సోకకుండా సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ప్రవీణ్ రెడ్డి,సూపర్వైజర్ సోమశేఖర్,వైద్య సిబ్బంది ప్రభాకర్, సరిత,దమయంతి, సరోజ,వనిత, సుజాత,పాల్గొన్నారు.

## సేవలాల్,దుర్గామాతల వద్ద గిరిజనుల ఉపవాస దీక్షలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని నల్లమడుగు పెద్ద తండాలో మంగళవారం గిరిజనులు సేవలాల్, దుర్గామాతల వద్ద ప్రత్యేక పూజలుచేసి ఉపవాస దీక్షలు వదిలారు.గత ఐదు వారాలుగా తండాలో శ్రావణమాసం పురస్కరించుకొని ఉపవాస దీక్షలు చేసిన గిరిజనులు సేవలాల్, దుర్గామాతల గుడి వద్ద ఉపవాస దీక్షలు విరమించి సేవలాల్, దుర్గమాతలకు నైవేద్యం సమర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, తాండ పెద్దలు ఈశ్వర్ నాయక్,సర్దార్ నాయక్, లాల్ సింగ్,రవీందర్, ఉమ్ల,మహిళలు, డాడీలు, యువకులు,పాల్గొన్నారు.

## మండపాలకు తరలుతున్న గణనాథులు.. కోలాహలంగా మారిన భక్తుల వైనం

**సూర్య ఆర్మూర్ ప్రతినిధి**



గణేష్ చవితి పండుగను పురస్కరించుకొని గణపతి విగ్రహాలను ప్రతిష్టించడం కోసం మండపాలకు తరలిస్తున్నారు. ఆర్మూర్ పట్టణం తోపాటు మండలంలోని ఆయా గ్రామాలు డివిజన్ పరిధిలోని బాల్కొండ ఆర్మూర్ నియోజకవర్గాలలో గణేష్ ఉత్సవాలను హిందువులు ఘనంగా జరుపుకుంటారు. ముందుగా ఆర్డర్ చేసుకున్న ప్రకారం గణేష్ విగ్రహాలను ట్రాక్టర్లు, ట్రాలీల ద్వారా మండపాలకు చేరవేస్తున్నారు. దీంతో రోడ్లన్నీ వాహనాల రద్దీతో కోలాహలంగా మారాయి. విగ్రహాలను ప్రతిష్టించడం కోసం మండపాలను అలంకరించారు.9 రోజులపాటు జరిగే ఉత్సవాలలో భక్తులు కుంకుమార్చన, దాండియా నృత్యాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. తొమ్మిది రోజుల పాటు పూజలు చేసిన అనంతరం గణనాథులను నిమజ్జనం చేస్తారు. ఈ సందర్భంగా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తతో కూడిన నియమ నిబంధనలను పెట్టారు. భక్తి శ్రద్ధలతో గణేష్ పండుగ జరుపుకోవాలని అధికారులు సూచించారు.

# వినాయక చవితి విశిష్టతలు

**సూర్య మోపాల్**

భాద్రపద మాసంలో వచ్చే తొలి పండుగ వినాయక చవితి. ఇది విఘ్నాధిపతి అయిన గణేశుడి జన్మదినం. ఆయనకు విఘ్నాధిపత్యం లభించిన రోజు.. ఈ బుధవారం తొలి పూజలందుకునే ఆ వినాయకుడి జన్మదినం. ఈ సందర్భంగా బొజ్జ గణపయ్యను ప్రతిష్ఠించి నవరాత్రులు పూజించడానికి ఊరూ వాడా తేడా లేకుండా ఆబాల గోపాలం ఏర్పాట్లు చేసింది. ఈ నేపథ్యంలో వినాయక చవితి విశిష్టత గురించి తెలుసుకుందామా.. పూర్వం పార్వతి మాత నలుగు పిండితో బొమ్మను చేసి ప్రాణం పోసింది. తాను స్నానానికి వెళ్తూ కాపలాగా బాల గణపతిని ఉంచుతుంది. ఎవరినీ లోపలికి అనుమతించవద్దని సూచించింది. తల్లి స్నానానికి వెళ్లిన సమయంలో శివుడు వచ్చాడు. అయితే తల్లి ఆజ్ఞ మేరకు బాల గణపతి ఆయనను అడ్డుకున్నాడు. తానెవరో చెప్పినా లోపలికి అనుమతించలేదు. దీంతో ఆగ్రహించిన మహాశివుడు గణేశుడి తల నరికి వేశాడు. అంతలో అటుగా వచ్చిన పార్వతి దు:ఖిస్తూ తన కుమారుడిని బతికించాలని వేడుకుంది. ఆమె కోరిక మేరకు శివుడు గణపతిని బతికించడానికి చర్యలు తీసుకోగా.. బ్రహ్మ దేవుడు ఏనుగు తల తెప్పించి అతికించాడుడు. ఫలితంగా గణపతి విలక్షణ రూపంతో కనిపిస్తున్నాడు. గజాసురుడి తలను నరికి అతికించినందుకు గణేశుడు గజాననుడు అయ్యాడు. తల్లిదండ్రుల్కెన పార్వతి, పరమేశ్వరులను ప్రత్యేక్ష ద్కెవాలుగా పూజించే బాల గణపతికి.. భాద్రపద శుద్ధ చవితినాడే విఘ్నాధిపత్యం లభించింది. ఆ రోజు ఆయన భక్తులు సమర్పించిన రకరకాల పిండివంటలు, ఇతర తినుబండారాలు తిని భుక్తాయాసంతో చీకటిపడే వేళ కైలాసానికి చేరుకున్నాడు. అయితే భుక్తాయాసంతో తల్లిదండ్రులకు పాద నమస్కారం చేయలేక అవస్థలు పడడాన్ని చూసి చంద్రుడు నవ్వాడు. దీంతో వినాయకుడి పొట్ట పగిలి బొజ్జలోని కుడుములు బయటికి వచ్చాయి. దీనిని తట్టుకోలేక పార్వతి మాత ఆగ్రహానికి లోన్కె.. "నీ చూపు తగిలి తన కుమారుడి పొట్ట పగిలినందున.. నిన్ను చూసినవారు నీలాపనిందలు పొందుతారు" అని చంద్రుడిని శపించింది. విషయం తెలుసుకున్న శ్రీమహావిష్ణువు కైలాసానికి వచ్చి గణపతి బొజ్జను పాములతో కుట్టి బతికించాడు. చంద్రుడికి ఇచ్చిన శాపంతో లోకానికి ముప్పు అని చెప్పి దానిని



ఉపసంహరించుకోవాలని పార్వతికి సూచించగా.. పార్వతి మాత శాంతించి, ఏనాడ్కెతే తన కుమారుడిని చూసి చంద్రుడు నవ్వాడో.. ఆ రోజుకు శాపాన్ని పరిమితం చేసింది. ఈ నేపథ్యంలోనే భాద్రపద శుద్ధ చవితి నాడు చంద్రదర్శనం చేసుకోవద్దని పెద్దలు సూచిస్తుంటారు. ఆనాటి నుంచి ప్రజలు గణేశుడి పునర్జన్మను స్మరించుకోవడానికి, ఆనందించడానికి గణేష్ చతుర్థి పండుగను జరుపుకుంటున్నారు. వినాయక ప్రతిమను ప్రతిష్ఠించి నవరాత్రులు పూజలు జరిపి ఆ తర్వాత ఆ విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్నారు. భూమిపై ఉన్న ప్రతిదీ చివరికి ప్రకృతిలో విలీనం అవుతుందనే వాస్తవాన్ని సూచించడానికి విగ్రహాలను నిమజ్జనం చేస్తారని ఆధ్యాత్మిక వేత్తలు పేర్కొంటున్నారు. ఇది వినాయకుడి జన్మ చక్రాన్ని సూచిస్తుందంటారు. గణనాథుడు మట్టి నుంచి జన్మించి ఆ రూపంలో భక్తులకు దర్శనమిచ్చి నిమజ్జనం తర్వాత కైలాసంలోని తల్లిదండ్రుల వద్దకు చేరుకుంటాడని పేర్కొంటారు.

# పర్యావరణ పరిరక్షణకు రెవెన్యూ ఉద్యోగుల కృషి

**-16 ఏళ్లుగా మట్టి వినాయకుల పంపిణీ**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

పదహారు సంవత్సరములుగా మట్టి వినాయకులను జిల్లాకు తెప్పించి పంపిణీ చేస్తున్నారు. పీవో పీ వినాయకులు, రంగు రంగుల వినాయకులను మత్రమే ఎంపిక చేసిన తరుణంలోమట్టి వినాయకులను కూడా రంగు రంగులుగా ఎంతో అందంగా ఉన్నావని తెలియజేస్తూ తమ వంతుగా మట్టి వినాయకుల ద్వారా ప్రజలను జాగృతం చేసింది వీరే. ' హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్' ఈపేరు బహుశా ఎప్పుడో ఒకసారి ఏదో ఒక చోట వినే ఉంటారుదీని వ్యవస్థాపక అధ్యక్షుడు రమణ్‌రెడ్డి. మరియు కొంతమంది రెవెన్యూ ఉద్యోగులు కలిసి దీన్ని ఏర్పాటు చేశారు. రెవెన్యూ శాఖలో ఎంతో బిజీబిజీగా ఉన్నా.. ఓ వైపు పర్యావరణ పరిరక్షణ.. మరోవైపు సామాజిక సేవ, పేదలకు అండగా నిలిచేందుకు ఈ హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ వేదికగా తమ వంతు సహాయాన్ని అందిస్తున్నారు. ఈరోజు IDOC లో MLA సుదర్శన్ రెడ్డి మరియు జిల్లా




కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి చేతుల మీదుగా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు.అంతే కాదు తమ అసోసియేషన్ తరుపున పేద విద్యార్థులకు ఎంబీబీఎస్ పూర్తి చేసేందుకు ఆర్థికంగా సాయపడుతూ వారికి అండగా నిలుస్తున్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు రక్తదానం చేసేందుకు విరివిగా క్యాంపులు పెట్టి పలువురి చేత ప్రశంసలు అందుకుంటున్నారు.ఒక మంచి ఆలోచనతో ప్రారంభమైన ఈ మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం ఇప్పుడు విస్తరించింది.చాలా మంది ముందుకు వచ్చి తాము కూడా మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేయడం ప్రారంభించారు రెవెన్యూ ఉద్యోగులు ఎంతో బిజీగా ఉన్న ఇలా సామాజిక సేవలో మమేకం కావడం పట్ల ఉద్యోగులు ఎంతో సంతోషముగా ఉన్నారు.ఇట్టి కార్యక్రమంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కిరణ్ కుమార్ నిజామాబాద్ ఆర్డీవో రాజేంద్ర కుమార్ కలెక్టరేట్ ఏవో జిల్లా కార్యదర్శి ప్రశాంత్ కుమార్ కోశాధికారి విజయ్ కాంత్ రావు ఉపాధ్యక్షులు భూపతి ప్రభు కలెక్టరేట్ సూపర్నెంట్ శ్రీనివాసరావు డిచ్పల్లి తహసిల్దార్ సతీష్ రెడ్డి కలెక్టరేట్ ఉద్యోగులు రవీందర్ రెడ్డి సంతోష్ ప్రవీణ్ కుమార్ సహచర ఉద్యోగులందరు పాల్గొన్నారు.

# తాహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని సబ్ కలెక్టర్ అబి గ్యాన్ మాల్వియా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన భూభారతి యొక్క పనులపై ఆరా తీశారు. భూభారతి పనులను వేగవంతం చేయాలని డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్ కు ఆదేశించారు. పనులు అదేవిధంగా సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం రికార్డు రూములను కంప్యూటర్ రూములను పరిశీలించారు రికార్డింగ్ జాగ్రత్తగా భద్రపరచాలని తాహసిల్దార్ శ్రీనివాస్ కు తెలియజేశారు.

# డీజే ఆపరేటర్లు బైండ్ ఓవర్

**సూర్య,లింగంపేట్**




లింగంపేట్ మండ లంలోని వివిధ గ్రామాల గణపతి ఉత్సవాల్లో డీజీలు పెట్టొద్దని లింగం పేట ఎస్సై దీపక్ కుమార్ గణపతి మంటపాల నిర్వాహకులకు సూచించారు.మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల డీజే ఆపరేట ర్లను ముందస్తు జాగ్రత్తగా లింగంపేట్ తహసిల్దార్ సురేష్ ముందట 8 మంది డిజె ఆపరేటర్లను బైండోవర్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఏలాంటి గొడవలకు తావివ్వకుండా ఆనందోత్సవాల మధ్య గణపతి ఉత్సవాలు నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు.

# మట్టి వినాయకులను పంపిణీ చేసిన డీఎఫ్ఓ నిఖిత

**-ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలని వినతి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**




పర్యావరణను పరిరక్షించడానికి ప్రజలందరూ మట్టి వినాయకులను ప్రతిష్టించాలని కామారెడ్డి జిల్లా అటవీ శాఖ అధికారిని బోగ నికిత సూచించారు. జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో మంగళవారం నాడు డీఎఫ్ఓ నికిత మట్టి వినాయకులను పంపిణీ చేశారు. రసాయనాలు, పిఓపి తో కూడిన వినాయక విగ్రహాలతో పర్యావరణం కాలుష్యం అవుతు ందని చెప్పారు.జిల్లా అటవీ శాఖ అధికారిని నికిత చేతుల మీదుగా మట్టి వినాయక ప్రతిమలను కార్యాలయ సిబ్బందికి జిల్లాలోని కలప వ్యాపారులకు ఇతరులకు పంపిణి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ఫారెస్ట్ డెవలప్మెంట్ అధికారి పివి రామకృష్ణ, రేంజ్ అధికారి వి రమేష్, అటవి శాఖ సిబ్బంది, సామిల్ టింబర్ మర్చంట్ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు పి వెంకటేష్ , ప్రధాన కార్యదర్శి వాజిద్ , కోశాధికారి తమిము అహ్మద్, ముఖ్య సలహాదారు ఆజం ఖాన్, సామిల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పాఠశాలను కాపాడాలని రామేశ్వర్ పల్లెలో విద్యార్థుల బైఠాయింపు

**-ప్రభుత్వ పాఠశాల పై కప్పు ప్రజలు పెచ్చులు ఊడిపోయి నందుకు నిరసన**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



తమ పాఠశాలను కాపాడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో రామేశ్వర్ పల్లి గ్రామంలో మంగళవారం జరిగి ంది. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి గది పై కప్పు పెచ్చులు ఊడి పోయాయి. ఈ సమయంలో విద్యార్థులు మధ్యాహ్న భోజనం కోసం బయటకి వెళ్లారు. దాంతో ప్రమాదం తప్పింది ఘటనపై విద్యార్థులు తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మంగళవారం నాడు విద్యార్థులతో కలిసి పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. తమ పాఠశాలకు వచ్చి చూడాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను విద్యార్థులు కోరారు. వెంటనే పాత భవనం తొలగించి కొత్త భవనం త్వరగా నిర్మించాలని రామేశ్వర్ పల్లి ప్రభుత్వ పాఠశాల తల్లిదండ్రులు కోరారు.

# ముగిసిన ఎఫ్ఎల్ఎన్ మేళ ఉత్సవం

**- పాల్గొన్న 35 ప్రాథమిక పాఠశాలలు**

**సూర్య ఆర్మూర్.**



ఆర్మూర్ మున్సిపల్ పరిధి లోని పెరికేట్ గ్రామ పరిధిలో గల తెలంగాణ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ఎఫ్ ఎల్ ఎన్ మేళ ముగిసింది. ఇందులో సుమారు 35 ప్రాథమిక పాఠశాలలు పాల్గొన్నట్లు ఎంఈఓ రాజ గంగారాం తెలిపారు. తమ పాఠశాలల్లోని విద్యార్థులతో పాటు తయారుచేసిన బోధన అభ్యసన సామాగ్రిని ప్రదర్శించారు. ప్రదర్శనలో ఒకరి బోధన నైపుణ్యాలను మరొకరితో పాలుపంచుకోవడం జరిగింది. ఇంగ్లీష్ మీడియం లో తెలుగు ఇంగ్లీష్ గణితం పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులలో ఒక్కొక్క సబ్జెక్టుకు రెండు చొప్పున ఉత్తమ ప్రదర్శనలు ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఇంగ్లీష్ మీడియం లని తెలుగు సబ్జెక్టులో నవనాథపురం పిఎస్ సరూప రాణి, కొటార్మోర్ పిఎస్ నీరజ, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఖానాపూర్ పిఎస్ సరోజా దేవి, బీసీ కాలనీ అంకాపూర్ పిఎస్ నుండి దివ్య, గణితం సబ్జెక్టులో మగ్గిడి పిఎస్ అనూష, వడ్డెర కాలనీ సుర్బిర్యల్ నుండి నాగరాజు, పరిసరాల విజ్ఞాన సబ్జెక్టులో వడ్డెర కాలనీ ఆర్మూర్ పిఎస్ నుండి సునీత, ఇంగ్లీష్ సబ్జెక్టులో ఆయేషా తబుస్సుమ్ గవర్నమెంట్ ప్రైమరీ స్కూల్ సైదాబాద్ ఆర్మూర్, గణితం సబ్జెక్టులో సాజియా పర్వీన్ పిఎస్ పెర్కిట్, టీవీఎస్ సబ్జెక్టులో సాంస్మియా నిస్సార్ మామిడిపల్లి లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఎంపికైన ఉపాధ్యాయులు వారి బోధనాభ్యాస సామాగ్రితో జిల్లాలో నిర్వహించే టి.ఎల్.ఎమ్ మేళ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య శ్రీనివాస్ నవీన్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు గంగామణి, సదాశివ్, లక్ష్మణ్, కృష్ణయ్య, విజయ్ కుమార్, నరేందర్, బాలరాజు, అనసూయ, రాజేందర్, జమాలుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.